అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 02 నవంబర్ 2022 పేజీలు : 04

# రైతు సమ్యలపై పాదయాత్రకు శ్రీకారం చుట్టిన మాజీ మంత్రి పరిటాల సునీత

- రాప్తాడు నియోజకవర్గంలో ప్రతివారం ఒక మండలంలో ఒక రోజు పాదయాత్ర
- రైతు సమస్యలపై పాదయాత్రకు సిద్ధమైన పరిటాల సునీత
- నవంబర్ 3న కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి పాదయాత్ర ప్రారంభం
- పాదయాత్ర ద్వారా ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం.. రైతులకు న్యాయం చేస్తాం
- అనంతపురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రకటన



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

గత కొన్ని రోజులుగా రైతు సమస్యలపై గళం విప్పుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్రకు సిద్ధమయ్యారు. గత నాలుగు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాతోపాటు, బోర్లు, బావులు కింద వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయి. అయితే ఈ పంట నష్టం అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని గత కొన్ని రోజులుగామాజీ మంత్రి పరిటాల సునీత విమర్శిస్తూ వస్తున్నారు. పంట పొలాలను నేరుగా పరిశీలిచి బాధజతులకు దైర్యంచెబుతూ వస్తున్నారు. అయితే పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం, కేవలం కొంత మేర మాత్రమే పంట నష్టం జరిగిందని తరచూ చెబుతుండడంపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం దీనిపై స్పందించకపోవడంతో మాజీ మంత్రి పరిటాల సునీత ఈ సారి ఏకంగా పాదయాత్రకు సిద్ధమయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండాల్లోనూ ఈ పాదయాత్ర సాగనుంది. నవంబర్ 3న కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ఈ పాదయాత్ర ప్రారంభం కానుంది. రైతు కోసం-తెలుగుదేశం నినాదంతో పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ మంత్రి సునీత చెప్పారు. ముత్తవకుంట్ల గ్రామం నుంచి ప్రారంభించి తల్లి మడుగుల, బాలే పాల ం, కోనాపురం గ్రామాల మీదుగాకనగానపల్లి గ్రామం వరకు పాదయాత్ర సాగుతుంది. అక్కడ రెవెన్యూ అధికారులకు పంట నష్టంపై వినతిపత్రం ఇవ్వనున్నారు. మార్గం మధ్యంలోని గ్రామాల్లో రైతులను పరామర్శిస్తూ పంట నష్టం వివరాలు తెలుసుకుంటూ పాదయాత్ర చేస్తున్నట్లు మాజీ మంత్రి తెలిపారు. ఇలా ప్రతివారం ఒక్కో మండలంలో ఒకరోజు పాదయాత్ర సాగుతుందనిచెప్పారు. రాప్తాడు నియోజకవర్గంలోని పంట నష్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాల మీదుగా పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ పాదయాత్రలో రైతులు, అన్ని వర్గాల వారు హాజరు కావాలని అనంతపురంలోని ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి సునీత పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా అయినా ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆమె ఆకాంక్షించారు.

# పోటీలో నిలిచేవారంతా...ఆఖరి వరకు నిలబడేరా?

- నేటికి వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేయని ఉపాధ్యాయులు
- ఇదీ పలువురు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల తీరు



**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త**

త్వరలో జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో నిలిచే అభ్యర్థులంతా ఆఖరికి వరకు నిలబడేరా? అనే సందేహం అందరి ఉపాధ్యాయుల్లో నెలకొంది. అభ్యర్థులు ఆరు నెలల ముందే వీఆర్ఎస్ (స్వచంచ్ఛ పదవీ విరమణ)కు దరఖాస్తు చేసుకోవాల్సి వుంది. కానీ పలువురు అభ్యర్థి నేటికి వీఆర్ఎస్‌కి దరఖాస్తు చేసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరహింహులను ఆ సంఘం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. అందులో భాగంగా ఆయన గత కొన్ని నెలులుగా పలు పాఠశాలలకు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. అయితే ఆయన ఉన్న ఫలంగా గత కొన్ని రోజులుగా ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఈయన ఎన్నికల్లో ఆఖరికి వరకు పోటీ ఉండేవారు ఒక వేళ నామినేషన్ల వేసు ముందు రోజు ఉద్యోగానికి రాజీనామ చేద్దామనుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే బేనిఫిట్స్ రావు. బేనిఫిట్స్ కావలంటే వీఆర్ఎస్ తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. అయితే నేటికి తన ఉద్యోగం (హెచ్ఎం)కి స్వచ్ఛంధ పదవీ విరమణకు దరఖాస్తు చేసుకోనేవారు. దీంతో పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈయన గతంలో కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేయడం జరిగింది. అప్పుడు వీఆర్ఎస్ తీసుకొని పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత అప్పట్లోని ఓ మంత్రిని పట్టుకొని తిరిగి ఉద్యోగంలోకి చేరారు. ప్రస్తుతం ఈయన జిల్లా కేంద్రానికి కూతువేటుదూరంలో ఉన్న రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎంగా పని చేస్తున్నారు. ఈయనకు ఇంకా ఎడాదికి పైగా సర్వీస్ వుంది. కానీ ఆయన నేటికి వీఆర్ఎస్‌కి దరఖాస్తు చేయకపోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తోంది. అదే విధంగా వజ్రకరూరు మండలం చాబాల జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సందే మాధవరావు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈయన కూడా పాఠశాలల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈయనకు ఇంకా పదేళ్లకు పైగా సర్వీస్ వుంది. ఈయన కూడా వీఆర్ఎస్‌కి దరఖాస్తు చేసుకోలేదు. కానీ ఎన్నికల్లో ఆఖరి వరకు ఉంటానని ప్రచారం చేస్తున్నారు. అదే విధంగా అనంతపురం రూరల్ మండలం తపోవనం ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్న కె.ఓబుళపతి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని గత కొన్ని నెలల క్రితమే నిర్ణయించుకున్నారు. ఆ విధంగా కరపత్రం కూడా తయారు చేసి, తన వర్గంతో ప్రచారం కూడా చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ తననే అభ్యర్థిగా ప్రకటించాలని గత కొన్ని రోజులుగా ఆ పార్టీ ముఖ్య నాయకులను కలిసి కోరడం జరిగింది. అయితే ఆ పార్టీ ఈయనకు అవకాశం ఇవ్వకపోవడంతో తాజాగా ఎన్నిలకు దూరంగా వున్నారు. అదే విధంగా ఏపి ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈయన గత నెలాఖర్‌లో తన ఉద్యోగానికి స్వచ్ఛంధ పదవీ విరమణ తీసుకోవడం జరిగింది. ఈయన మాదిరిగా మిగతా అభ్యర్థులు కూడా వీఆర్ఎస్ తీసుకోకపోవడంతో ఆఖరి వరకు నిలబడురనే అనుమానం ఉపాధ్యాయుల్లో పాతుకుపోయింది. కావున ఇప్పటికైనా ఆ ఇద్దరు ఉపాధ్యాయులు తమ ఉద్యోగానికి వీఆర్ఎస్ తీసుకుంటారా? లేక పోటీ నుంచి తప్పుకుంటారా? అన్నది తెలియాల్సి వుంది.

# భాషా ప్రయుక్త తొలిరాష్ట్రం ఆంధ్రప్రదేశ్

-పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



విద్యార్థులు ప్రదరించిన సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంరతం తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కలెక్టర్ పి.బసంత్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంరతం స్పందన హాలులో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి చిత్రపటం, అమరజీవిపొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు,ప్రజాప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు. 1952 అక్టోబర్ 19న అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కొరకు మద్రాసు నందు ఆమరణ నీరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న 58 రోజుల అంకురిత దీక్ష అనంతరం ప్రాణాలు విడిచారన్నారు. ఆయన మృతితో అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు 1952 డిసెంబర్ 19న ప్రకటించడం జరిగిందన్నారు. ఆ ప్రకటన అనంతరం 1953 అక్టోబర్ 1వ తేదిన ఆంధ్రరాష్ట్రంఏర్పడిందని, శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కొత్త రాష్ట్రాన్ని కర్నూలు రాజధానికిగా ఆంధ్రరాష్ట్రం అవతరించిందన్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక భాషా సంయుక్త రాష్ట్రాలపై ఒత్తిడి పెరిగిన క్రమంలో 1956 జులై 19న పెద్దమనుషుల ఒప్పందం మేరకు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యిందని, ఈ క్రమంలో 1956 నవంబర్ 1వ తేదిన అప్పటి ప్రధాన మంత్రి పండిటి జవహార్‌లాల్ నెహ్రు చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హైదరాబాద్ రాజధానిగా ఏర్పడినట్లు తెలియజేశారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా చరిత్రలోజరిగిన అనేక సంఘటనలు తెలుసుకోవడంతో పాటు మహనీయుల త్యాగాలను మరువరాదని, విద్యార్థి దశ నుండి పుస్తక పఠనాలను అలవర్చుకొని మేధా సంపత్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు సందర్శిస్తే చరిత్రగురించి అలాగే అనేక విషయాలను తెలుసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం కూడా గ్రామ స్థాయి నుండి డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల వాటిని వీలైనంతగా సద్వినియోగంచేసుకొని, దేశం రాష్ట్రం, జిల్లా శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. అంతకుముందు గోరంట్ల, పుట్టపర్తి కెజిబివి విద్యార్థుల ఆధ్వర్యంలో దేశభక్తిపై రూపొందించిన నృత్యరూపక ప్రదర్శనలు దేశ సమగ్రత, సమైక్యతను చాటుకునే విధంగా ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎఎస్పిరామకృష్ణ ప్రసాద్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ తిపేంద్ర నాయక్, స్పందన తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎవో వెంకటరమణ, జిల్లా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముందుంది బంగారు భవిష్యత్తు



జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎంపిలు, ఎమ్మెల్సీలు



కార్యక్రమానకి హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

ఆవిర్భావం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బంగారు భవిష్యత్తు దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశాలు పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని చక్కటి భవిష్యత్తుకు మార్గం సుగమమం చేస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ భవన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేసి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిలుతలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్,జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, రజక కార్పోరేషన్ చైర్‌పర్సన్ మీసాల రంగన్న, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం అనంతరం మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రంగా, ఆ తర్వాత కాలంలో తెలుగు వారందరినీ కలుపుకుని ఆంధ్రప్రదేశ్‌గా, చివరగా 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్‌గా నిలిచిందన్నారు. తెలుగు వారి స్థానం మొత్తం ఆత్మగౌరవం, అభివృద్ధి అంశాల చుట్టూ సాగిందన్నారు. ఆ అభివృద్ధి కాంక్షే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను రానున్న రోజుల్లో నడిపించనుందన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



బహుమతిని అందజేస్తున్న దృశ్యం

**మూడు రాజధానులే మార్గం : ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

అభివృద్ధి వికేంద్రీకరణ, అధికర వికేంద్రీకరణ ఆశయంతో ఏర్పాటు చేసిన మూడు రాజధానులు తప్ప రాష్ట్రాభివృద్ధికి మరో మార్గం లేదు. అమరావతి రాజధానిగా ఉంటే రాయలసీమ ప్రాంతం అంధకారంలోనే కొనాసగాల్సి ఉంటుంది.

**తెలుగు వారందరికీ శుభాకాంక్షలు : ఎంపి గోరంట్ల మాధవ్**

ఆంధ్ర, రాష్ట్ర అవతరణ సందర్భంగా ఖండాంతరాల్లో ఉన్న తెలుగు వారితో కలుపుకుని ప్రతి ఒక్క తెలుగు వాడికి శుభాకాంక్షలు తెలుపుతున్నా, తెలుగు కట్టుబాట్లు, సంప్రదాయాలు కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

**అందరూ బాగుండాలి : ఎంపి తలారి రంగయ్య**

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన రైతులకు మంచి పంటలు పండి లాభాలు రావాలి, మన మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి, మన ప్రాంతం బాగుండాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ వెన్నపూస గోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నగర మేయర్ వసీంలు మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# ఎమ్‌డీఎల్ అక్రమాల కథ కంచికేనా..?

- 83 ఎమ్‌డీఎల్‌లలో జోరుగా జీరో వ్యాపారం - 43 ఎమ్‌డీఎల్‌లో భారీగా అక్రమాలు - రూ. కోట్లలో ప్రభుత్వాదాయానికి గండి



అడ్డదిడ్డంగా సాగుతున్న ఖనిజాల సేకరణ



అధికారుల తనిఖీలు

**తాడిపత్రి, ప్రభాతవార్త**

మినరల్ డీలర్ లైసెన్స్‌ల ముసుగులో జోరుగా జీరో వ్యాపారం సాగుతున్న విషయం సంబంధిత అధికారుల దృష్టికి వచ్చినా చర్యలో జరుగుతున్న జాప్యం పలు అనుమానాలకు దారితీస్తోంది. తాడిపత్రి గనుల శాఖ పరిధిలో దాదాపు 83 మంది ఎమ్‌డీఎల్ హక్కుదారులు ఖనిజ అమ్మకాలు, నిల్వల్లో భారీగా అక్రమాలకు పాల్పడినట్లు అధి కారుల తనిఖీల్లో బట్టబయలయింది. వీరిలో 43 ఎండీఎల్‌లకు సంబం ధించి దాదాపు రూ. 30 కోట్లకు పైగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. 7 రోజుల్లో సరైన నివేదికలు ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గనులశాఖ అధికారులు తాఖీదులిచ్చినా అక్రమార్కుల నుంచి సరైన స్పందన లేదని తెలుస్తోంది.

**:అతిగతి లేని ఈ-రిటర్న్**

ఖనిజాల సేకరణకు సంబంధించిన ఫారమ్-డి, విక్రయాలకు సంబంధించిన ఫారమ్-ఎఫ్, ఉత్పత్తికి సంబంధించిన ఫారమ్-జి వంటి ఈ-రిటర్న్‌ను ఎమ్‌డీఎల్ పొందినప్పటి నుంచి 7 రోజుల్లోగా అప్‌లోడ్ చేయమని గనులశాఖ ఆదేశించినా చాలా మందిలో చలనం లేదని తెలుస్తోంది.

గనులశాఖ తీసుకోనున్న కఠిన చర్యల్లో భాగంగా ఎమ్‌డీఎల్‌లను రద్దు చేస్తే కుటుంబ సభ్యుల్లోని మరొకరి పేరుతో నూతన ఎమ్‌డీఎల్‌లను పొందవచ్చులే అనే ధీమాతా కొందరు అక్రమార్కులు ఉన్నట్లు సమాచారం.

అక్రమాలపై నిఘా లేకపోవడంతో తాడిపత్రి ప్రాంతంలోని ఖనిజాల క్రయ విక్రయాల్లో భారీగా దందా నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గనుల శాఖ తొందరపడి చర్యలు తీసుకోకుండా వాణిజ్య పన్నుల శాఖ నుంచి నివేదికలు ఆలస్యం చేసేలా కొందరు అధికారులను అక్రమార్కులు మభ్యపెడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**: 60 రోజులైనా అతీగతీ లేదాయె..!**

నోటీసులు అందిన తర్వాత 7 రోజుల్లోగా ఈ-రిటర్న్స్ దాఖలు చేయమని గనుల శాఖ అధికారులు ఎమ్‌డీఎల్ హక్కుదారులకు ఆగస్టు30న నోటీసులు జారీ చేశారు. నోటీసులు అంది 60 రోజులు పూర్తయినా 80 శాతం మంది ఇంకా స్పందించకపోవడం గనుల శాఖలోని నిర్లక్ష్యానికి, అక్రమార్కుల ధీమాకు నిదర్శనమని చెప్పవచ్చు. ఎమ్‌డీఎల్ రూపంలో ఏళ్ల తరబడి అక్రమాలు సాగుతున్నా అధికారులు కళ్లు మూసుకున్నారా..లేక తెలియనట్లు నటిస్తున్నారా అనే వాదనలు వినిపిస్తున్నాయి.

**:దృష్టి సారిస్తాం..-పాపారావు, డీడీఎంజీ, అనంతపురం.**

నేను ఇటీవలే బాధ్యతలు స్వీకరించాను. దీనిపై పూర్తిగా దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటాం.

# ఎట్టకేలకు హంద్రీనీవా కాలువకు నీటి విడుదల..!

-రైతులు, విపక్షాల ఆందోళనలు, నేతల విజ్ఞప్తితో స్పందించిన ప్రభుత్వం -మల్యాల నుండి 3 పంపులతో కాలువలోకి కొనసాగుతున్న నీటి ఎత్తిపోతలు -వచ్చే ఏడాది మార్చి చివరి వరకు నీటిని ఇవ్వాలని కోరుతున్న రైతులు

**ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువకు ఎట్టకేలకు మంగళవారం నీటిని విడుదల చేశారు. కాలువకు ఉన్నఫలంగా గతనెల 21వ తేదీన వివిధ కారణాలతో నీటిని విడుదలను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రైతులు, విపక్ష పార్టీలు నీటికోసం ఆందోళనలకు దిగడం, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్య నేతలు నీటిని విడుదలచేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులకు విన్నవించిన క్రమంలో కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం జలాశయం నుండి నీటి విడుదల జరుగగా మల్యాల మోదటి పంప్‌హౌస్ నుండి 3 పంపులతో దాదాపు 1,000 క్యూసెక్కుల నీటిని హంద్రీనీవా కాలువలోని ఎత్తిపోస్తున్నారు. నీరు రాగులపాడు పంప్‌హౌస్‌కు చేరడానికి రెండు రోజుల సమయం పట్టొచ్చని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కాలువకు 2023 మార్చి చివరి వరకు 6 పంపులతో నీరాటంకంగా నీటిని విడుదల చేయాలని అప్పుడే పంటలు చేతికంది తాము కోలుకుంటామని ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల పరిధిలో కాలువ కింద మిరప, వేరుశెనగ, ప్రత్తి, మొక్కజొన్న, వరి తదితర పంటలు సాగు చేసిన రైతులు కోరుతున్నారు. ఉన్నఫలంగా నీటిని నిలిపివేస్తే వందల కోట్ల పెట్టుబడులు, వేల కోట్ల దిగుబడులు కోల్పోతామని చెబుతున్నారు.



కర్నూల్ జిల్లా మల్యాలవద్ద రెండు పంపులతో హంద్రీనీవా కాలువలోకి నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

# ఎస్కేయూలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు

ఎస్కేయూ, నవంబర్ 1 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ప్రిన్సిపల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్కేయూ రెక్టారు ఆచార్య ఎం.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. భాషా ప్రయుక్త రాష్ట్రా అవతరణకు మూల పురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన త్యాగఫలితంగానే 1953 అక్టోబర్ 1వ తేదిన కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. 1956 నవంబర్1న తెలుగు మాట్లాడే ప్రాంతాలను కలుపుకుని హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్‌తోపాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి.లక్ష్మయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జీవన్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల సుబ్రహ్మణ్యం, ఇంజినీరింగ్ విభాగం ప్రిన్సిపాల్ ఆచార్య రామ చంద్రరావు, ఫార్మసీ విభాగం ప్రిన్సి పాల్ ఆచార్య సోమశేఖర్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న ఎస్కేయూ రెక్టార్ తదితరులు

## స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సారథ్యంలో అక్టోబర్ నెలలో జరిగిన దాడులు, తదితర వివరాలు

### - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సారథ్యంలో ఇతర రాష్ట్రాల మద్యం, ఇసుక అక్రమ రవాణాలపై అక్టోబర్ నెలలో దాడులు కొనసాగాయి. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా చేయకుండా.. జిల్లాలో నాటుసారా తయారీ, నిల్వ, అక్రమ రవాణా, విక్రయాలపై పటిష్ట చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్పెషల్ ఆఫీసర్ జె.రామ్మోహానరావు పర్యవేక్షణలో పోలీసు బృందాలు గత నెలలో నాటు సారా తయారీదారులు, నిల్వదారులు, విక్రేతలు, మద్యం అక్రమ రవాణాదారులపై నిరంతరం నిఘా వేశారు. జిల్లాలోకి అక్రమంగా ఇతర రాష్ట్రాల మద్యం రవాణా చేస్తుండడంపై దాడులు నిర్వహించి 12,921 టెట్రా పాకెట్లు, 368 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక నుంచి జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వారిపై 100 కేసులు నమోదు చేసి 138 మంది నింధితులను అరెస్టు చేశారు. ఇసుక అక్రమ రవాణాపై కూడా నిరంతరం నిఘా వేశారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 26 కేసులు నమోదు చేసి 28 మందిని అరెస్టు చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న 25 వాహనాలు పట్టుకుని 147.5 టన్నుల ఇసుక సీజ్ చేశారు.

## పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలి

### - జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.కుల్లాయిస్వామి, చిరంజీవి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయె ంబర్స్ మెంట్ విద్యా దీవెన వస తి దీవెన విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి పిలుపు లో భాగంగా అనంతపురం నగరంలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ డిడి కార్యాలయం (పెన్నార్ భవనం) దగ్గర ధర్నా కార్యక్రమం చేసి అనంతరం ఎస్సీ వెల్ఫేర్ డిడి విశ్వమో హన్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.కుళా ్లయిస్వామి, జి.చిరంజీవి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యా దీవెన వసతి దీవెన ప్రభు త్వం నుంచి రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్తే ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇంకా రాలేదు కావున మీరు డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు మీకు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు విద్యార్థులకు హుకుం జారీ చేయడం సరికాదన్నారు. తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్ విద్యా దీవెన, వసతి దీవెన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య ఆర్గనైజింగ్ కార్య దర్శి ఉమామహేష్, నాయకులు వంశీ, ఆనంద్, చిన్న, వంశి, కార్తిక్, సాయి, సిద్దు, హనిష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్సీ వెల్ఫేర్ డిడికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

## డిగ్రీ అడ్మిషన్లకు 3 వరకు గడువు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి వెబ్ ఆప్షన్‌కు ఈ నెల 3వ తేది వరకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నూత నంగా డిగ్రీ చేరే విద్యార్థులకు రెండవ విడత కౌన్సిలింగ్ వెబ్ ఆప్షన్‌కు ఈ నెల 3వ తేది వరకు గడువును పెంచారని, ఈ అడ్మిషన్లకు ఏవైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ ఆర్ట్స్ కళావలలోని హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఏపి పాఠశాల క్రీడా పోటీల్లో శింగనమల కెజిబివి విద్యార్థుల ప్రతిభ


త్రోబాల్‌లో విజేతలు


ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలతో కెజిబివి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

ఏపి పాఠశాల క్రీడా పోటీల్లో శింగనమల కెజిబివి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించి దాదాపు 18 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కెజిబివి శింగనమల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఆమె విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రమైన నార్పల బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈ నెల 28, 29 తేదీల్లో శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల ఆటల పోటీలు నిర్వహించారు. కోకోలో అండర్-17లో కీర్తన, అరుంధతి, పావనిలు, వాలీబాల్‌లో అండర్-17లో తనుష, త్రోబాల్‌లో రాధిక, అండర్-14లో వైష్ణవి, టెన్నికాయిడ్‌లో నందిని, యోగాలో అండర్-17లో గాయత్రి, కావ్య, సంగీత, షాట్‌పుట్‌లో అండర్-17లో తనుష, జావెలిన్‌త్రోలో శిరీష, 1500 రన్నింగ్‌లో మల్లేశ్వరి, 1800లో రాధిక, 200 మీటర్స్ దివ్య, 400 మీటర్స్ గాయత్రిలు హై జంప్ హేమలత, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో జరిగిన స్టేట్ లెవెల్ రోల్‌ప్లే అండర్ ఫోక్ డ్యాన్స్ కాంపిటీషన్స్‌లో నృత్య ప్రదర్శన చేసి 4వ స్థానం సంపాదించారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెజిబివి ప్రిన్సిపాల్ జె .శ్రీలక్ష్మి హర్షం వ్యక్తం చేస్తూ, అలాగే పిఇటి డి.వేదవతి విద్యార్థినీలను అభినందించారు.

## ద్విచక్ర వాహనాలు వేలం - సిఐ

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల పోలీస్‌స్టేషన్‌లో నేడు ద్విచక్ర వాహనాలు వేలం వేస్తున్నట్లు సిఐ అస్రార్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ద్విచక్ర వాహనాలు బజాజ్, టివిఎస్ స్టార్ సిటీ, బజాజ్ ప్లాటిన, హోండా యాక్టి వా, హీరో ఫ్యాక్షన్‌ప్రో, బజాజ్ పల్సర్ వాహనాలను వేలం నిర్వహిస్తున్నట్లు, వేలంలో పాల్గొనే వారు ఉదయం 5వేలు దరావస్తుచెలి ంచాలని వేలం పాటలో ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన వారు. 5వేలతో కలిపి మిగిలిన డబ్బులు చెలి ంచి వాహ నాలు తీసుకెళ్లాలన్నారు. వేలంలో వాహనాలు కొనని వారికి తిరిగి వెనిక్కి ఇచేస్తామని, 2 గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.


సిఐ అస్రార్‌బాషా

## ప్రతి రైతు భరోసా కేంద్రంలో గ్రామ సభ - ఏఓ చిన్నమ్మ

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది గ్రామ సభలు నిర్వహించాలని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు జాబితా ప్రదర్శించినట్లు ఏమైనా జాబితాలో పొరపాటు ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకుని పని చేసుకోవాలన్నారు. అనంతరం వెస్ట్ నర్సాపురం గ్రామంలో వేరుశనగ పంట కోత ప్రయోగం నిర్వహించారు. గ్రామానికి చెందిన రాజశేఖ ర్‌రెడ్డి, గంగాధర్ పొలంలో 5 మీటర్ల వ్యత్యాసంలో 410 గ్రాములు, మరొక పొలంలో 710 దిగుబడి వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ, వ్యవసాయ సిబ్బంది అనుష, గ్రామ రైతులు పాల్గొన్నారు.


పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

## ఈ క్రాప్ బుకింగ్‌కు మరోరెండు రోజులు గడువు - ఏఓ చిన్నమ్మ

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఈ క్రాప్ బుకింగ్, ఇకెవైసి చేయిం చుకున్న రైతులందరికీ ఇప్పటి వరకు జరిగిన ఈ క్రాప్ బుకింగ్ ఇకెవైసి చేసిన రైతుల జాబితాలో సోషియల్ ఆడిట్ కోసం ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రంలో జాబితాను ఉంచడం జరిగిందని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు. ప్రచురించిన జాబితాలో ఎవరివైనా వివరాలు తప్పుగా నమోదై ఉంటే, అటువంటి రైతులందరూ తమతమ రైతు భరోసా కేంద్రంకి వెళ్లి అర్జీని సమర్పించాలన్నారు. అధికారులు తిరిగి అటువంటి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం గడువు నవంబర్ 3 వరకు ఉంటుందని, వ్యవసాయ కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు లబ్ధి పొందాలని ఈ రెండు రోజులు గడువు పెంచడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ పైన చెప్పిన విధంగా రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తమ పేర్లు, సోషియల్ ఆడిట్ లిస్ట్‌లో ఒకటికి రెండు సార్లు చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు.


ఏఓ చిన్నమ్మ

## పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీకి వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి మంగళవారం శింగనమల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకు డిగా అనేక సమస్యలపై పోరాడిన చరిత్ర వెన్నపూస రవీంద్రారెడ్డికి ఉందని, కావున ఆయనకు పెద్ద ఎత్తున పట్టభద్రులందరూ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు వెన్నపూస రామిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, ఆంజినేయులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

నేడు శింగనమల మండల కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి వైఎస్ ఆర్‌సిపి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పేర్కొన్నారు.


ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - పొట్టి శ్రీరాములుకి నివాళులర్పించిన బిసి సంక్షేమ సంఘం నేతలు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 1 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం ఫలితంగా తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర, రాష్ట్ర అవతరణ సాధ్యమైందని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లాయర్ చంద్రచర్ల వాల్మీకి హరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్పోరేషన్ కార్యాలయంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి బిసి సంక్షేమ సంఘం రెండు జిల్లాల కోఆర్డినేటర్లు భాస్కర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు పోరాట పటిమ అద్వితీయమైన ప్రస్తానం అని, ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమర్ రహే పొట్టి శ్రీరాములు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్, అధికార ప్రతినిధి హుస్సేన్, బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవకుమార్, బిసి సీనియర్ నాయకులు బెస్త వెంకటేష్, మద్రిస్వామి, మారుతి, సాయి శేషాద్రి, మురళీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిసి సంఘం నేతలు

## రోడ్డు ప్రమాదంలోగాయపడినకార్యకర్తకుఆర్థికసహాయం

అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చల్లా దశరథ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయంను మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌లకు తెలియడంతో గాయపడి కార్యకర్తను పరామర్శించాలని మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ,స్థానిక నాయకులను ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు సోమవారం గాయపడిన చల్లా దశరథ ఇంటికి పోయి పరామర్శించి చికిత్స ఖర్చుల నిమితం రూ.6వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా జింకా సూర్యనారాయణ మాట్లా డుతూ అనంత రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ ఎన్ఆర్ కాలనీకి చెందిన చల్లా దశరథ అనే కార్యకర్త రోడ్డు ప్రమాదం నకు గురికావడంతో ఆ కార్యకర్తను పరామర్శించి గాయపడిన కార్యకర్తకు చికిత్స ఖర్చులకు రూ.6 వేలు ఆర్థిక సహాయంను అందజేసి ఆధైర్య పడవద్దు నీకు టిడిపి, పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో వన్నూర్‌స్వామి, ఫకృద్దీన్, ఫకృద్దీన్, గంగన్న, కృష్ణ, సర్దానప్ప, తిరపాల్‌రెడ్డి, హాజరత్, రామకృష్ణ, నూర్‌మహమ్మద్, తెదితరులు పాల్గొన్నారు.


గాయపడినకార్యకర్తకుఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

# ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో పలు పోస్టులు ఖాళీ కావడంతో అక్కడ నెలకొన్న పరిస్థితిపై ఉమ్మడి సమగ్రశిక్షలో అంతా గందరగోళం...! అనే శీర్షికతో గత నెల 29న కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి ఆ కార్యాలయం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న 14 పోస్టు లకు మంగళవారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

**అనంతపురం జిల్లాలో ఖాళీలు :** ఏపీవో, అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ ఏఎంవో (జనరల్), అసిస్టెంట్ సిఎంవో మొత్తం నాలుగు పోస్టులు అనంతపురం జిల్లాలో ఖాళీగా వున్నాయి.

**శ్రీ సత్యసాయి జిల్లాలో ఖాళీలు :** అలెస్కో, ప్లానింగ్ కోఆర్డినేటర్, ఐఈడీ కోఆర్డినేటర్, రెండు ఏఎస్‌వో, ఒక ఏపివో, అసిస్టెంట్ ఏఎంవో (జనరల్), అసిస్టెంట్ ఏఎంవో (ఉర్దూ), అసిస్టెంట్ జీసీడీవో, అసిస్టెంట్ ఐఈడీ కోఆర్డినేటర్ మొత్తం 10 పోస్టులు ఖాళీగా వున్నాయి.

**నేటి నుంచి దరఖాస్తులు స్వీకరణ :** ఏపి రాష్ట్ర సమగ్రశిక్ష డైరెక్టర్, అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి సమగ్రశిక్షలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఉమ్మడి జిల్లాలో అర్హత కలిగిన ఎంఈవోలు, హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు ఈనెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సమగ్రశిక్ష డీపీసీ కె.శామ్యూల్, ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించమన్నారు. నిర్ణీత ఫ్రోఫార్మ పూరించి అర్హత కలిగిన విద్యార్హత పత్రాలను జతపరచి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో నిర్దేశించిన కౌంటర్‌లో అందజేయాలన్నారు. పోస్టుల వారిగా వాటి అర్హత వివరాలు, దరఖాస్తు ఫోఫార్మని ఏపి సమగ్రశిక్ష అనంతపురం వారి వెబ్‌సైట్‌లో, కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని ఖాళీ పోస్టులకు ఆ జిల్లాలో పనిచేస్తున్న హెచ్ఎం, టీచర్ల నుంచి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒకవేళ అనంతపురం జిల్లా వారు శ్రీ సత్యసాయి జిల్లాలోని ఖాళీలకు దరఖాస్తులు చేసుకుంటే షరతులు-నిబంధనలకు లోబడి పని చేయాల్సివుంటుందన్నారు. ఖాళీ పోస్టు ల భర్తీలో ఎలాంటి ఒత్తళ్లకు తలొగ్గమని, ఎలాంటి అవకతవకలకు తావులే కుండా, నిబంధనల ప్రకారంగానే భర్తీ చేస్తామని డీపీసీ, ఏపీసీ తెలిపారు. అయితే పలు కారణాల వలన ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తు న్నామని, ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే వేరువేరుగా నోటిఫికేషన్‌ను ఇస్తా మని, అనంతపురం జిల్లాకు సంబంధించి బుధవారం నోటిఫికేషన్ ఇస్తామని ఏపీసీ విలేఖర్లకు సాయంత్రం ఫోన్ చేసి తెలియజేశారు.

# మంజూనాథ్‌రెడ్డి ఉన్నత పదవులను అధిరోహించాలి

## - పామిడిలో ఘనంగా మంజునాథ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంక ట్రామిరెడ్డి అల్లుడు, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అద్యక్షులు మంజూనాథ్‌రెడ్డి రాజకీయంగా ఉన్నత పద వులను అధి రోహించాలని వైసీపీ నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, లావనూరు మధు సూదన్‌రెడ్డి, ఆసిఫ్, హాజీ రుక్మాన్ ఆశాభా వాన్ని వ్యక్తం చేశారు. మంజూనాథ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని మంగళవారం పట్టణం లోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసిన వైసీపీ శ్రేణులు అన్నదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంజూ నాథ్‌రెడ్డికి పామిడితో ప్రత్యేకమైన అనుభందం ఉందంటూ ఇక్కడి వారంతా ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినా తక్షణం స్పందిస్తారని తెలిపారు.

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళ టంలో బాగంగా మంజూనాథ్‌రెడ్డి ప్రత్యేకించి పామిడిపై దృష్టిని కేంద్రీకరించి పార్టీ పరంగా ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తూ కార్యకర్తల అభ్యున్నతికి పాటుపడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యకర్తలకు ఎలాం టి సమస్యలెదురైనా వెంటనే స్పందిస్తూ వారికి అండగా నిలుస్తున్న మంజూనాథ్‌రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహిం చాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు జోజోడే కుమార్, అనుంపల్లి సూరి, ఐడియా మధుసూదన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, రామచంద్ర, తవిశెల కృష్ణారెడ్డి, రెక్కల చంద్ర శేఖర్‌రెడ్డి, మూలి నాగేశ్వ ర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నరశింహ, విష్ణువర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, హుసేన్ ఫీర, నరేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నాదానం చేస్తున్న వైసీపీ నాయకులు


రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు

## పెయ్యాదూడల పెంపకంతో రైతుల ఇంట సిరులు

### - జెడి రత్నకుమార్,సర్పంచ్ భాస్కర్‌రెడ్డి

అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో గల రైతులు పెయ్యాదూడలు పెంపకంతో వారి ఇంట సిరులు కలుగుతు న్నాయని పశుసంవర్ధక శాఖ జెడి రత్నకుమార్,ఇటుకలపల్లి గ్రామ సర్పంచ్ సిరిగిరి భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో పశు గణాబి వృద్ధి సంస్థ,పశుసంవర్ధకశాఖ అధికారులు గ్రామ సర్పంచ్ సిరిగిరి భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన పెయ్యా దూడల ఉత్పత్తి పథకంపై రైతులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పశువుల పెంపకం అధికంగా ఉందని వాటి ద్వారా రైతులకు ఎంతో జీవన దారం కలుతుందన్నారు. రైతులు పెయ్యాదూడలను ఏవిధంగా ఉత్పత్తి చేయాలి, ఉత్పత్తి అయిన పెయ్యా దూడలను ఏ విధంగా పెంపకం చేయాలో వాటీపైన రైతుల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాల్లో రైతులు పెయ్యా దూడలు పుట్టీ వాటీని పెంపకంతో వారి ఇంట సిరులు కలగడం జరుగుతుంది అన్నారు. అనంత గ్రామ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి రమేష్‌రెడ్డి, డిఎల్‌డిఎ సుధాకర్, డాక్టర్ శ్వేత, ఎంపిటీసి మారెప్ప,వైకాపా నాయకులు, గోపాల్ మిత్ర,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


అధికారులను సన్మానిస్తున్న సర్పంచ్ భాస్కర్‌రెడ్డి

## అర్హత లేని 274 ఓటరు దరఖాస్తులు తిరస్కరణ

### - దరఖాస్తులతో పాటు ఆధారాలు తీసుకురావాలి

### - అనంతపురం డీఈవో కె.శామ్యూల్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన 471 దరఖాస్తులలో 274 దరఖాస్తులకు అర్హత లేకపోవడంతో తిరస్కరించామని, మిగిలిన 197 దరఖాస్తులకు మాత్రమే అర్హత ఉందని అనంతపురం డీఈవో కె.శామ్యూల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికలకు సంబంధించి సర్వీసు ధ్రువీకరణ కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయాని వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధారాలతో సహ హాజరు కావాలని తెలియజేశారు. సరైన ఆధారాలు లేకుండా సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడుతుందన్నారు. ఆరు సంవత్సరాల కాలంలో (31-10-2016 నుంచి 1-11-2020) కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో పనిచేసి ఉండాలని, గత ఆరు సంవత్సరాల కాలంలో కనీసం మూడు సంవత్సరాలుకు సంబంధించి జీతం క్రెడిట్ అయినట్లు రుజువు చేసే బ్యాంకు స్టేట్మెంట్స్, అక్విటెన్స్, గత ఆరు సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పిఎఫ్ జమ చేసిన వివరాలు, పాఠశాల రికగ్నిషన్ ఉత్తర్వులు, ఉపాధ్యాయుల వృత్తి పరమైన అర్హత వివరాలను తప్పనిసరిగా అందజేయాలని ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలకు డీఈవో తెలియజేశారు. ఈ విషయంలో ఎలాంటి ఒత్తళ్లకు తలొగ్గమని, నిబంధనల ప్రకారంగానే ముందుకెళ్తామన్నారు.

## అమరజీవి త్యాగఫలితమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం


అమరజీవి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త

అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆర్యవైశ్య సంఘం నా యకులు బి.వి.రత్నమయ్య, ఉపే ంద్ర, కె.నారాయణమూర్తి, భా స్కర్ గుప్తా పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్క రించు కుని మంగళవారం శ్రీ కన్యకాప రమేశ్వరి దేవాలయం నుండి ర్యాలీ నిర్వ హించిన ఆర్యవైశ్యులు తెలుగుతల్లి, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూల మా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరో మహానుభావులు త్యా గాలు చేయటం ద్వార ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని ఈక్రమంలో అమరజీవి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భా వం కోసం అనేక పోరాటాలు చేసి అమరజీవిగా గుర్తింపు పొందిన పొట్టి శ్రీరా ములు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సతీష్, అమర్‌నాథ్, నల్లయ్య, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సంచార వైద్యసేవలు ప్రారంభం

ఆత్మకూరు నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలి ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భా గంగా మండల పరిధిలోని పి,కొత్తపల్లి గ్రామంలో సంచార వైద్యసేవలను ప్రారంభిం చామని ప్రభుత్వ వైద్యులు దయాకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ వైద్య సేవలో 14 రకాల రక్త పరీక్షలు,67 రకాల మందులు వివిధ రకాల జబ్బులకు ఇవ్వడం జరుగుతుం దన్నారు. గ్రా మాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సం చార వైద్యసేవలు అందబాటులో ఉంటా యన్నారు.మధ్యాహ్నం వరకు ఓ.పి సేవలు నిర్వహించి,ఆ తర్వాత దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతూ కదలలేని వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు.మండల వ్యాప్తంగా మెదట సచివాలయంల వారీగా, తర్వాత గ్రామాల్లో పర్యటించి వైద్యసేవలు అందిస్తామని వైద్యులు దయాకర్ తెలియపరిచారు.కాబట్టి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ డాక్టర్లు దయాకర్, సునీల్ కుమార్,సిబ్బంది నాగేశ్వరయ్య ,చంద్రవతి ,వెంకటరత్నమ్మ, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### - సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి


.కార్డెన్‌సెర్చ్‌లో పోలీసు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి.

పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని సిఐ కిరణ్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప ఆదేశాల మేరకు తాడిపత్రి డిఎస్పీ చైతన్య ఉత్తర్వులను అనుసరించి పట్టణంలోని సంతమార్కెట్ నందు మంగళవారం ఉదయం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. అనుమాన్పద వ్యక్తుల గృహాల్లో సోదాలు చేపట్టి కాలనీవాసులకు పోలీసు చట్టాలపై అవగాహణ కల్పించారు. అసాంఘీక కార్యాకళాపాలకు పాల్పడవద్దని సూచిస్తూ వాటన్నిం టినీ మానుకొని సమాజంలో గౌరవంగా జీవిస్తూ అభివృద్ధి చెందాలని కోరారు. వివిధ కేసుల్లో ఉన్నటువంటి వారిపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని తెలియజేస్తూ ఘర్షణలకు పాల్పడి ప్రజల జీవన విధానానికి ఇబ్బందులు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా శిక్షిస్తామని సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ చాంద్‌బాషా, ఏఎస్ఐ శివశంకర్, హెడ్‌కానిస్టేబుల్ ఇజ్రాయేల్, హోంగార్డ్సు రాజు, మద్దయ్య, కుమార్, హనుమంతు, రవి తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్లకు శిక్షణా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో లెక్చరర్లకు శిక్షణా కార్యక్రమాలు నవంబర్ 2 నుంచి 6 వరకు జరుగుతాయని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎకనామిక్స్ కామర్స్ లెక్చరర్ల కోసం ఫైనాన్స్ మార్కెట్స్, కోళ్ల పెంపకం జువాలజీ లెక్చర్లకు నిర్వహించడం జరుగుతుంది.

04ATP01_04ATP01.qxd 01-11-2022 PM 10:26 Page 1



# రొద్దం చిన్నమంతూరులో గడపగడకు మన ప్రభుత్వ కార్యక్రమం

## - ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు ప్రజలు ఘన స్వాగతం

రొద్దం, నవంబర్ 1 (ప్రభాతవార్త)
రొద్దం మండల పరిధిలోని చిన్నమంతూరు గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరైయ్యారు. తొలుత చిన్నమంతూరు గ్రామ సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భాదినోత్స వం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు కృషి చేసి ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం చిన్నమంతూరు గ్రామంలో గడపగడకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఫలాల బ్రోచర్లను ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా మంజూరు అయిన పింఛన్‌ను వికలాంగునికి అందజేశారు. అదే విధంగా పేద ప్రజలు ఇళ్ల అన్యాక్రాంతం కాకుండా సీయం జగన్ సంపూర్ణ గృహ పథకం ఓటిఎస్ ద్వారా 116 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు,అలాగే 14 మంది లబ్దిదారులకు స్థల పట్టాలు పంపిణి చేయించారు. ఈ సందర్భంగా పట్టాలు పొందిన లబ్ధిదారులు సీయం జగన్ కు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ఉద్యోగులు సేవా భావంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వివిధ రకాల కారణాలతో సచివాలయానికి వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సచివాలయం పరిధిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది అందజేయాలన్నారు. అర్హులైన వారు ఏ ఒక్కరూ మిస్ కావడానికి వీలే దని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభు త్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితాను, పథకాల పో స్టర్లను సచివాయలంలో ప్రదర్శిం పజేయాలన్నారు. ఇంకా ఎంత మంది అర్హులై ఉంది సంక్షేమ పథ కాలు అందకుండా ఉంటే వారి వివరాలను సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంపిపి, జెడ్పిటిసి, స్థానిక సర్పంచ్ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్‌సీపీ ము ఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, డీలర్లు, ఇతర అధికా రులు, సచివాలయ సిబ్బంది, డీలర్లు, ఇతర అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.


గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే అధికార వికేంద్రీకరణకు సీఎం జగన్ శ్రీకారం

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 1 (ప్రభాతవార్త)
అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మంగళవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటనికి ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అమరజీవి పొట్టి శ్రీరాములు సంకల్పించి ప్రాణత్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. అయితే కొందరి స్వార్థపరుల కుట్రల వల్ల రాష్ట్ర విభజన ఏర్పడి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార వికేంద్రీకరణ మూడు ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టుబోతున్నారన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికార వికేంద్రీకరణకు అడ్డుపడుతూ అభివృద్ధి అంతా అమరావతిలోనే ఉండాలన్న కుట్రలతో కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును కూడా విస్మరించి రాష్ట్ర అవతరణ దినోత్స వాలను కూడా చేపట్టలేక పో యారని విమర్శించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం ఒలకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అవతరణ వేడుకలను చేపడుతున్నారన్నారు. పొట్టి శ్రీరాములు చూపిన మార్గంలో నడవడమే ఆయనకు నివాళులు అన్నారు. కార్యక్రమం లోజడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్క ర్‌రెడ్డి తోపాటు పలువురు వైసిపి సీనియర్‌నేతలు పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు, కార్పోరేటర్లు మహిళా నేతలు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత

# ఎన్నికలు ఎంతో దూరం లేవు.. అలసత్వం వీడండి

## - రూరల్ మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో
సార్వత్రిక ఎన్నికలకి ఇక ఎన్నో రోజులు లేవు.. సమయం దగ్గర పడుతోంది.. ఇక నుంచి నాయకులు అలసత్వం వీడి జనంలోకి విస్తృతంగా వెళ్లాలని మాజీ మంత్రి పరిటాల సునీత తెలుగు దేశం పార్టీ నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ మండల నాయకులతో మంగళవారం పరిటాల సునీత తన స్వగృహంలో సమావేశయ్యారు. ఈ కార్యక్రమంలోపార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిపై సునీత ఆరాతీశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం మనమందరం కష్టపడి పనిచేయాల్సి ఉంటు ందని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓటరు నమోదుపై దృష్టి సారిం చాలని చెప్పారు. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు కూడా ఎక్కువ సమయం లేదని మనం ఇప్పటి నుంచే జనంలోకి విస్తృతంగా వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా చిన్న చిన్న విబేధాలను పక్కనపెట్టి నాయకులంతా సమిష్టిగా కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. రానున్న ఒకటిన్నర సంవత్స కాలం మనకి చాలా కీలకమైనదని అది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉంద న్నారు. మరోవైపు ఓటరు నమోదు ప్రక్రియలో నకిలీ ఓట్లు అలాగే టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు మీద ప్రత్యేకంగా దృష్టి సారిచాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు తొలగించి ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి మళ్లీ నమోదు చేయిం చాల్సిన బాధ్యత కూడామనమే తీసు కోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో మన ఏజెంట్లు పక్కాగా రికార్డులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు చాలా కీలకమని పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# వికేంద్రీకరణను స్వాగతిద్దాం.. మహానీయుల అడుగు జాడల్లో నడుద్దాం

## - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త
రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని స్వాగతించి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న మహానీయుల అడుగు జాడల్లో నడుద్దామని, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భాషాసంయుక్త రాష్ట్రం ఏర్పాటుతోనే ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించి రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములను ఐదేళ్ల టీడీపీ పాలనలో విస్మరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కూడా చేయలేక పోయారని విమర్శించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కలలు కన్న రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధిని నేడు ముఖ్య మంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి అధికార వికేంద్రీకరణ ద్వారా మహానీయుల కలలను సాకారం చేస్తున్నారన్నారు. ప్రజలంతా అధికార వికేంద్రీకరణకు మద్దతు ఇచ్చి స్వాగతిద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలోజడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, అనంతపురం రూరల్ జడ్పిటిసి చంద్రతోపాటు జడ్పి కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

# విద్యుత్ బిల్లులు కట్టలేకనే హంద్రీనీవా నీటిని ఆపేశారు

## - కర్నూలు అనంతపురం జిల్లాల్లో ఎండిపోతున్న 2 లక్షల ఎకరాలు - వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ - సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీస్, జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో
అక్టోబర్20న అర్థాంతరంగా హంద్రీనీవా నీటిని ఆపివేయడంతో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో సుమారు 2 లక్షల ఎ కరాల పంట పొలాలకు నీరు అందక ఎండుదశకు చేరుతున్నాయని వెంటనే నీటిని విడుదల చేయానలి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ సంయుక్తంగా డిమాండ్ చేశ్యారు. ఈ మేరకు మంగళవారం ఏపి రైతు సంఘం ఆధ్వర యంలో మంద్రీనీవా సుజల స్రవంతి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్య క్షతన జరిగింది. ఈ కార్యక్రామనికి జగదీష్‌తోపాటు జాఫర్ ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. ఆయకట్టు రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి పత్తి, మిరప తదితర పంటలు సాగు చేసు కుంటున్న తరుణంలో హంద్రీనీవా నీరు అందక ఆందోళన పడుతు న్నా రని విచారం వ్యక్తం చేశ్యారు. వచ్చే ఏడాది మార్చి నెల వరకు సరఫరా కావాల్సిన హంద్రీనీవా నీటిని రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులు కట్టలేక ఈ ఏడాది అక్టోబర్‌లోనే ఆపివేసిందని ఎద్దేవా చేశారు. రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే హంద్రీనీవా ప్రాజెక్టు విద్యుత్ బకాయిలు 12వేల కోట్ల రూపాయలు రా ష్ట్ర ప్రభు త్వం ఎందుకు చెల్లించడం లేద ని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అనంతరం హంద్రీనీవా సుజల స్రవంతి చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన చీఫ్ ఇంజినీర్ మాట్లాడుతూ.. హంద్రీ నీవా నీటిని పంపుల ద్వారా కాలువకు విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలపడంతో సీపీఐ, రైతు సంఘం నాయ కులు ధర్నాను విరమిం చారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యా దవ్, సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామ కృష్ణ, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణ స్వామి, నాయకులు వెంకటనారాయణ, చలపతి, మద్రిస్వామి, నాగరాజు నాయక్, నరేష్, ధను, రాము, రామాంజినేయులు, రాజు, బాషా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

# ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం పురోగమన దిశగా దూసుకుపోతోంది

## - గడపగడపకులో స్పష్టం చేసిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 1, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం పురోగమనం దిశగా దూసుకుపోతోందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంలో కదిరి మండల కుమ్మరవాండ్లపల్లి గ్రామ సచివాలయాల పరిధిలోని మరువతాండా, మిద్దివారిపల్లి, మూలపల్లితాండా, గంగనగారిపల్లి, ముష్టిపల్లి, పత్తిగడ్డ, రామాపురం గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయానికి చెందిన అధికారులు, గ్రామస్తులు, ఆయనకు మంగళహారతులు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. ఇంటి నివేశస్థలాలకు సంబంధించిన రెవెన్యూ వారి పట్టాలు కావాలని లబ్ధిదారులు ఎమ్మెల్యేను కోరగా అవసరం ఉన్నవారికి తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్‌లు మంజూరు చేయాలని వీఆర్‌ఓను ఆదేశించారు.
సిమెంటు కాంక్రీట్ రోడ్లు వేయించాలని కోరగా సం బంధిత ఇంజనీర్‌తో మాట్లాడి వాటికి ఎస్టిమేట్‌లు సిద్ధం చేయాలని తెలిపా రు. అనుభవంలో ఉన్న భూమికి పట్టాలు ఇవ్వాలని ఎమ్మె ల్యేను కోరగా అసైన్‌మెంట్ కమిటీ ద్వారా అర్హులైన వారిని గుర్తించి పట్టాలు పంపిణీ చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఇంటి నివేశస్థలాలు కావాలని కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసి న సమావేశంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్ప టి నుండి నేటి వరకూ 98 శాతం పైచిలుకు హామీలను నెరవేర్చారన్నారు. తాను ఇచ్చిన హామీలు కాకుండా ప్రజా సంక్షేమాన్ని కోరి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలను అభివృద్ధి పథం వైపు తీసుకుపోతున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజా సంక్షే మం కోరే తమ ప్రభుత్వంపై ప్రజలు చూపిస్తున్న ఆదరణ, అభి మానంతో తమకు మరింత బాధ్యత పెరిగిందని అందువల్ల మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టి నియోజ కవర్గాన్ని అభి వృద్ధి పథంవైపు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు తోట అమర్నాథ్‌రెడ్డి, తాతం జగ న్మోహన్, వంకమద్ది రాము, డిఎల్‌పిఓ అంజినప్ప, వైస్ ఎంపిపి ఆనంద్ నాయక్; సర్పంచ్ మణి కంఠనాయక్; ఎస్ఎండి ఇస్మాయిల్, కన్వీనర్ ప్రకాష్; శుభలేఖ విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం

## - నగర మేయర్‌మహ్మద్ వసీం

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త
పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని నగర మేయర్ వసీం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కర్యాలయం ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆకర్యక్ర మంలో మేయర్ వసీంతోపాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్‌భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం కృషి చేసిన మహానుభావుల త్యాగాలను మనం గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సైపుల్లా బేగ్, సుజాత, లావణ్య, రామాంజినమ్మ, లాలూ, సంపంగి రామాంజినేయులు, కమల్ భూషణ్, బాబాఫక్రుద్దీన్, అనిల్‌కు మార్‌రెడ్డి, ఇషాక్, కోఆప్షన్ సభ్యులు శంశుద్దిన్, నాయకులు సాకే కుళ్లాయి స్వామి, దాదా ఖలందర్, దాదు, గంగాధర్, శుకేశ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న మేయర్ వసీం తదితరులు

# ఎస్‌పి కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

పుట్టపర్తి, నవంబర్ 01, ప్రభాతవార్త
శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్య ంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం దివంగత పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను, ఆయన జీవిత విశేషాలను అప్పటిలో మద్రాసు రాష్ట్రంలోని తెలుగువారి దుస్థితిని, వారు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను గురించి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం పోట్టు శ్రీరాములు ప్రతిమకు పూల మాలలు వేసి ఘనంగా నివాళురల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి తో పాటు ఎఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎఓ సుజాత, డిసిఆర్‌బి సిఐ గంట సుబ్బారావు, డిఎఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, ఎంటివో నారాయణ, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, ఎఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
**సేవాపతకాలు విడుదల చేసిన ప్రభుత్వం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకాలను విడుదల చేసింది. ఈ పతకాలకు శ్రీసత్యసాయి జిల్లా నుండి ముదిగుబ్బ ఎస్‌బి ఎఎస్ఐ నెం:2111 ఎం.నాగ సుబ్బరాజు ఉత్తమ సేవా పతకాన్ని పొందగా, కదిరి యు/జి స్టేషన్ ఎఎస్ఐ నెం:1812 సి.బాలకృష్ణ, పరిగి స్టేషన్ ఎఎస్ఐ నెం: 1608 ఎం.జయలత, డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్ ఐటి కోర్ హెచ్‌సి నెం: 2426 యు.నాగాంజినేయులు లకు సేవా పతకాలు దక్కాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ వారిని అభినందించారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వందనం చేస్తున్న జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్


అవతారణ దినోత్సవంలో పాల్గొన్న జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది

# అమరజీవి పోట్టి శ్రీరాముల త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, నవంబర్ 1, ప్రభాతవార్త : అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగఫలితంగానే ఆంధ్రప్రదేశ్ అవతరించిందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్లాక్‌టవర్ వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంగళవారం ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్రప్రజలందరికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అన్నారు. తనప్రాణాలను ఫణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రం తీసుకురావాలని కంకణం కట్టుకుని ఆంధ్రరాష్ట్రాన్ని ప్రజలకు కానుకగా ఇచ్చిన ఘనత పొట్టి శ్రీరాము లుకే దక్కిందన్నారు. ఆయన చేసిన మహోన్నత త్యాగానికి సేవానిరతిని గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు జిల్లాగా నామ కరణం చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సి పల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నిసా సాదిక్, వైస్ ఛైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి శంకర, రాజశేఖర్‌రెడ్డి, ఎంపిపి అమరానాథ్‌రెడ్డి, కన్వీనర్ ప్రకాష్; సర్పంచ్‌లు శుభలేఖవిశ్వనాథ్, మణికం ఠనాయక్ తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

# కల్లు గీసే కార్మికులకు బాసటగా నిలుస్తున్న సీఎం జగన్

## - గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి జోగి రమేష్ కృషి మరువలేనిది

## - వైసిపి నేత బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నూతన పాలసీ విధానం వల్ల రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు బాసటగా నిలుస్తోందని వైసిపి నేత బిసి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి జోగి రమేష్ చేస్తున్న కృషి మరువలేనిదని ఆయన కొనియాడారు. రాష్ట్ర మంత్రి జోగి రమేష్‌ను, బిసి రమేష్‌గౌడ్ మంగళవారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా తీసు కొచ్చిన పాలసీలో కల్లురెంటర్స్ ప్రభుత్వం పూర్తిగారద్దు చేసిందని, రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల సొసైటీలో కల్లుగేసే వారికే చెట్లు పథకం, కల్లు గీస్తూ ప్రమాదానికి గురై శాశ్విత వైక్యలంకు గురైన కార్మికులకు నైపుణ్యాభివృద్ధి విభాగం ద్వారా తగిన శిక్షణ ఇచ్చి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను చూపించే ఏర్పాట్లు చేస్తుండటం అభినందనీయమన్నారు. అంతేకాకుండా ప్రమాద వశాత్తు మరణించిన కార్మికులకు గతంలో 5 లక్షలు ఇస్తుంటే నేడు రూ.10 లక్షలకు భీమాను పెంచి వారి కుటుంబాలకు బాసటగానిలు స్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి గీత కార్మికులు రుణపడి ఉంటారని ఆయన ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలు ్లగీత కార్మికుల సంక్షేమానికి తీసుకో వాల్సిన మరిన్ని చర్యలపై ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు.


మంత్రి జోగి రమేష్‌ను సత్కరిస్తున్న బిసి రమేష్‌గౌడ్

# యాడికి బాబు మృతి పట్ల సంతాపం


నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో
యాడికి మాజీ ఎంపిపి, టీడీపీ సీనియర్‌నాయకుడు రూపునేని బాలాజీ చంద్రశేఖర్ చౌదరి (యా డికిబాబు) అనారోగ్యంతో మృతి చెందడంపై మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరి టాల శ్రీరామ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం యాడికికి వెళ్లి బాబు మృతదేహానికి నివాళులు అర్పించారు. యాడికి మండలంలో టీడీపీకి తి రుగులేని నాయకుడిగా ఎదిగిన బాబు, పార్టీ కోసం ఎన్నో సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని అభిప్రాయ పడ్డారు. వారి కుటుంబానికి తెలుగు దేశం పార్టీతోపాటు పరిటాల కుటుంబం అం డగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాతన చౌదరి, రామ్మోహన్‌చౌదరి, బాలాజీ, మురళీ పాల్గొన్నారు.

# అసైన్డ్ కమిటీ సమావేశాలను వెంటనే చేపట్టండి

## - రాయలసీమ దళిత సేన మహిళా అధ్యక్షురాలు ఉషారాణి

అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త
రాష్ట్రంలో అసైన్డ్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పేదలందరికీ భూ పంపిణీ చేపట్టాలని రాయలసీమ దళిత సేన మహి ళా అధ్యక్షురాలు ఉషారాణి డిమాండ్ చేశారు. ఆ సంఘం కార్యాల య ంలో మంగళవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వ హయా ంలో జరిగిన అసైన్‌మెంట్ కమిటీ తప్పా అనంతరం మూడు ప్రభుత్వాలు మారినా అసైన్డ్ కమిటీ సమావేశాలు జరపకపోవడం దారుణ మన్నారు. అసైన్డ్ కమిటీ సమావేశాలు జరపక పోవడం వల్ల అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగడం లేదన్నారు. దీని వల్ల ప్రభుత్వ భంజరు భూములను పెత్తందారులు స్వాధీనం చేసుకుని ధనా ర్జనే ధ్యేయంగాకొ నసాగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం అసైన్డ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆ దిశగా ప్రతిపక్షం కూడాపో రాటాలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాయలసీమ దళిత సేన అనంతపురం జిల్లా అధ్యక్షురాలు గంటా సరస్వతి, జిల్లా అధ్ యక్షులుదేవ ప్రశాంత్, జిల్లా కోశాధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉషారాణి

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

రాప్తాడు, నవంబర్ 1 (ప్రభాతవార్త)
రాప్తాడు మండలం ఎర్రగు ంట గ్రామానికి చెందిన సాకే. శంకరయ్యకు వైద్య ఖర్చు నిమిత్తం మం జూరు అయిన సియం సహాయ నిధి చెక్కును మంగళవారం రాప్తాడు ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీ సత్య నారా యణరెడ్డి, స్థానిక ఎంపిటిసి బి.రాముడు, పలువురు నాయకులు అందేశారు.


అనంతపురంజిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కేశవనాయుడుతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంకు గురించి చర్చిస్తున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య